# వెర్రి వెయ్యి విధాలు

## 1

హరినారాయణ తన రెండో కొడుక్కి నామకరణ మహోత్సవం చేసి, సంజీవ అని సింపుల్‌గా వ్రాశాడు బియ్యం మీద సంజయ్ అనచ్చు సుందర్‌రామ్ అని పెడితే సుందరయ్యా! అని పిలుస్తారు. మహాలక్ష్మి అనిపెడితే మాచమ్మా! అని పిలుస్తున్నారు తనకూతుర్ని తనపేరు హరినారాయణ అనిపెడితే హరీ! అని పిలుస్తున్నారు. హరీ అంటే పోయినాడని అర్ధమౌస్తుంది. తనతమ్ముడిని, పిన్నికొడుకు వాడు లక్ష్మినారాయణని నారిగా అని పిలుస్తున్నారు, నారాయణా అని పిలవచ్చుగా, లోకులెట్లా అయినామ్యా నారాయణ అంటే పుణ్యమొస్తుందిగా.

ఒకలోభి చనిపోతుంటే, యోగక్షేమవస్తుంది, బంధువుల తని గుండెలమీద పీచుపెట్టి అదేమిటి? అని అడిగితే పీచు పీచు అన్నాడట నారపీచు అవన్నా అంటే, నార అనటంవల్ల కొంతైనా పుణ్యమొస్తుంది, దూరానికన్నా వైకుంఠం కనిపిస్తుంది.

కోదండరామ్ అనిపెండితే దండయ్యా! అని పిలుస్తారు, హరినారాయణ చిన్నప్పుడు వోకాలేజీలో చదివాడు ఒకశ్రీషి విద్యను గౌరవిద్దామని కాలేజీకోసం పెద్దహాలు కట్టించియిచ్చాడు అది బాగావుపయోగం దాని ముఖద్వారంమీద దండయ్యవంతుల హాల్ అని గిల్ట్ అక్షరాలు చెక్కించారు దానివంకేచూస్తూ అదేం పేరో! అని స్వగతం బైటికన్నాడు, సహాధ్యాయి వివరిం

చాడు, కోదండయ్య అనేఆయన కట్టించి యిచ్చాడు, రాముని కొక్కనికే కోదండమున్నది అలాగేకపాల కుండలేశ్వరుని కబ్బయ్య అంటేశివుడు పునుకకప్పెరతో ఆదిభిక్షువైనాడు. హరినారాయణ ఓహో! అన్నాడు.

సంజీవ అనే పేరుగల పొలిటీషియన్ను గూడావున్నారు తనకొడుకు గ్రేట్ పొలిటీషియన్ కావచ్చు కాని పాపం హరి నారాయణకి, తనకొడుకు సంజీవ చిన్నప్పుడే వెర్రివెంకటాయి లాగా కనిపించాడు అన్నిటిలో తలదూరుస్తాడు. తనయీడు పిల్లలు యిద్దరు బాహాబాహి కబాకబీ కలేబడి కొట్టు కుంటుంటే సంజీవ వినోదించక వాళ్ళమధ్యా దూరి విడదీసి కొట్టుకోకండి, అని శాంతపరిచి చాలాదెబ్బలు తిన్నాడు చొక్కాచిరిగింది. తలచెరిగి గిజగాడు గూడు లాగా అయింది కొట్టుకున్న పిల్లలిద్దరూ యెవరి దోవన వాళ్లు వెళ్లారు. సంజీవ యేడవను గూడా యేడవకుండా యింటికి చేరాడు.

జీవా! వాళ్ళసంగతి నీకెందుకూ? నీమానాన నువ్వు నీజత గాళ్లతో గోలీలాట ఆడుకుంటే సరిపోలేదూ చొక్కా అంతాపేలికలైందే? అని తండ్రివాపోయాడు.

సరిగా జవాబివ్వటం చాతకాక వెర్రి మొహం వేశాడు జీవా అలాంటి జీవా యెదుగుతుంటే వాడి వెర్రిగూడా వాడితో పాటు యెదిగింది, కాని చదువచ్చింది. చదువు పూర్తయేనాటికి అలాటిసంఘటనలు చాలా జరిగాయి,

## 2

తద్దినం అంటే శ్రాద్ధం అంటే పితృకార్యం అంటే పెద్దలు పోయిన రోజు, పెద్దవంట వేస్తాడు. మిగిలిన పదార్థాలు పార వేయరాదు. పిల్లల్ని పిలిచి, పొది అన్నంతిని పొండ అంటారు అదొక ఆచారం, తద్దినం ముగిసేప్పటికి మూడు గంటలవుతుంది మొదలు పెట్టటమే పదకొండు గంటలైపోయె.

పొడన్నం తినటానికి జీవాని ఆహ్వానించారు. ఆరున్నరకి అరిటాకులు పరిచి అన్నీ వడ్డించారు. పెసరపప్పు తెల్లని పూల లాంటి అన్నం, మూకుకూరలు, నువ్వులపొడి, బూరెలు, గారెలు, చారుమజ్జిగా, నేయీ అన్నీ ఆరగిస్తున్నాడు జీవా. స్వర్గానికెళ్లినాయన కూతురు పదహారేళ్లమ్మాయి కంటబడింది, వడ్డనచేసింది నెయ్యివేసింది. మంచినీళ్లుపోసింది. భోజనాలు కాగానే విస్తళ్లెత్తుకెళ్ళి ఆవుముందు వుంచి వచ్చింది నేలకడిగింది. పాతపరికిణీ చిరుగులు కుట్టినట్టున్నాది జాకట్టు వెలిసింది పాతదే చౌకరకం వాయిల్ ఓణీగాజు గాజులూ బోసిమెడా. ముక్కుకీ చెవులకీ యేమీలేవు.

కాళ్లకి చెప్పులన్నాలేకుండా బడికెళ్తూ కంటబడేది,

జీవా చదువుపూర్తయి ఉద్యోగంలోకి నడవీగానే సంబంధాలు దండిగారాసాగినై, పెళ్లికూతుళ్లు వివరాలు చెప్తున్నారు. వింటున్నాడు. నేను వాళ్ళ పత్తైమ్మాయిని చేసుకోవాలని నిశ్చయం చేసుకున్నాను అని తాపీగా అన్నాడు.

వెర్రినాగన్నను చూసినట్టు చూశారు ఆత్మీయులు

యేనత్తెమ్మాయినీ? మనింటో తద్దినం నాడు యెంగిళ్లెత్తటానికి వస్తుందదేనా? వాళ్ళమ్మ వంటసాయానికి వస్తావుంటుంది. అంటూ విడ్డూరం అభినయిస్తూ నోటిమీద చెయ్యేసుకున్నాది తల్లి.

దాని తండ్రి ఉపోహానానికి వెళ్తాడు, దాని మేనమామ అర్చకుడు అదేం యెన్నిక అని తండ్రి కనుబొమలు ముడి వేశాడు.

అయినాసరే. నా నిశ్చయం మారదు. అన్నాడు.

వాళ్లు మనవాళ్లు గాదు. అన్నాది అవ్వ

మనవాళ్లు కాకపోతే లోపలి కెలా నిస్తున్నారు

వంటచేయడాని కెలా పనికొస్తున్నారు? అన్నాడు సంజీవ అర్థంగానట్టు చూశాడు.

తెలగాణ్యులు మురికినాడు. అన్నాది విదవరాలైన పింతల్లి.

అయితేనేం? అవ్వు చేయురు. యేవస్తువా తాకట్టుపెట్టరు చేబదులివ్వమని చేయిచాచరు. నేను మీరు చూసే సంబంధాల బాంధవుల వివరాలు విన్నాను ఒక పెళ్లికూతురు తాత కూట సాక్ష్యాలిప్పిస్తాడు అని పేరుబడ్డాడుట ఇంకొకమ్మాయి మేనమామ పీకలోతు అప్పులు చేసి తీర్చటానికి సమర్థుడై బైరాగులో కలిసి పట్టుబడకుండా పారిపోయినాడుట ఇంకో పెళ్లికూతురు తల్లి: నిత్యమూ ఉప్పుతో తొమ్మిది పదార్థాలు బదులడిగి తెచ్చి ఇల్లుగడుపుతుందిట పంచదార కాఫీపొడి, పసుపు గరిటెడు,

నేయి చిన్నగిన్నెడు అఖరికి కొబ్బరిచిప్పగూడా బదులడుగుతుందిట ఒకపెళ్లికూతురు తండ్రి గొల్లపిల్లతో సరాగాలాడుతు పట్టుబడ్డాడట అని మెల్లిగా మంద్రస్వరంలో చెప్పుకెళ్తుంటే వినేవారి నోళ్లు పడిపోయినై.

3

జీవామంచి ఉద్యోగంలో చేరాడూ గవర్నమెంట్ క్వార్టర్స్ చేరాక సత్యెమ్మాయినీ, కొడుకునీ తెచ్చుకున్నాడు. ఇల్లు అందంగా వుంచింది సత్యెమ్మాయినౌకర్లు పనిచేసి వెళ్ళిపోతారు:

మొదట దిగబడింది సంజీవ అవ్వ. ఆదరసత్కారాలు లభించాయి. పరసమాడింది అవ్వ,

యెవరికీ తెలియజేయకుండా. గుళ్లో పెళ్లాడావేం మరదలా?

పెద్దవారు మీకుతెలియదా వదినగారూ! పెళ్లికూతురే వచ్చి యెలా పేరంటం పిలుస్తుందీ? నేను తెగించి పిలిచివత్తామని బయలు దేరితే, మీతమ్ముడు.

అటువంటి పిచ్చిపనులు చేయవద్దు అదోదండగ లాంఛనాలూ మర్యాదలకు డబ్బేదీ? నువ్వవోటు రాయించుకుని యిస్తావా? అనియింట్లోకి లాక్కచ్చారు నన్ను. ఇని మడిబట్టలారేయటానికి దొడ్లోకి పరుగు తీసింది,

తన తల్లిలాగా తాను చాదస్తం మనిషినిగాననీ. వెర్రిగా మడిపాటించననీ చెపుతూ అభినయిస్తూ, పెట్టిందోతింటాను వంకబెట్టనని పొగడుకుంటూ బుద్ధిమంతు లాగా కూచుని పొన్నెమ్మలాగా గుటుకూ గుటుకూ విస్తరెడు విందూ పూర్తి

చేసింది చేతులూ కాళ్లూకడుక్కొచ్చి సోఫాలో కూచుని తాంబూల చర్వణం చేస్తూ తమ్ముడిని మందలించింది.

అదేం పనిరా తమ్ముడూ! మాటమాత్రం మీకు తెలియ జేస్తే వచ్చి నగలు పెట్టేదాన్నిగా అని మరింత సుగంధ వక్క పోడి నోట్లో వేసుకున్నది.

నువ్వు పెట్టదలచిన నగలవిలువ తెలుసుకుని, నీకు ఆడబడుచు లాంఛనాలకింద పెట్టింపు మెట్టజెప్పాలి, తప్పదు, అది ఆచారం దానికీ వాళ్ల వాళ్ళకీ పైసా లేదు. యెన్నిళ్ళల్లో విస్తరాకు లెత్తితే వంటసాయంచేస్తే వేలల్లో కంటజూడగలరూ? అని దీర్ఘంతీశాడు అప్పమూర్తి విరిచింది.

అన్నీ పడేసి పుచ్చుకు అప్ప మొదటి తరగతి రైలు పెట్టెలో వెళ్ళిపోయింది,

కంచీ, రామేశ్వర, కన్యాకుమారీ, మైసూరూ మధుర మీనాక్షినీ చూసివస్తూతల్లి ఫోన్ చేయించింద. జీవా కారుతో స్టేషనూ వెళ్ళితల్లి తల్లినింటికి తెచ్చాడు.

అమ్మవార్ని పూజచేసి, కొడుకుపెట్టిన పట్టుచీర గట్టి జరీ అంచు ఉన్నరైక తొడిగి, భోజనం కానిచ్చింది తల్లి సోఫాలో కూచుని జుట్టు ఆరబెట్టుకుంటూ అన్నాది,

పెద్దవాళ్ళని పిలుచుకెళ్ళకుండా అదేం మర్యాదరాజీవా? కోడలు వంటిమిదేం వుంచలేదా? పచ్చతాడూ, లక్కగాజూ లూనా అయినింటి కోడలుకీ? నాదగ్గర నాలోగాజులుంచుకుని పంపిస్తా వచ్చి తీసికెళ్లు ఇప్పుడునావెంట పంపు అని విశాలంగా తీయగానవ్వింది మాతయీచెవినించి ఆచెవిదాకా సాగదీసింది

యెందుకూ? నీపిచ్చి అలవాట్లన్నీ దానికీ వేయాలనా? నోములూ వ్రతాలూ, స్నానాలూ, ఉపవాసాలూ! అతిథి పూజా అవేంకుదరవు నాదగ్గర నేను చెప్పనిదీ యేమీ చేయరాదు దేవునికి మొక్కటం ముడుపు కట్టటం, అనాగరకపు ఆలోచనలు చేయవీలులేదు, అంటున్నాడు జీవా.

కింద దగ్గర్లో కూచునివున్న కోడలితో రహస్యంగా అన్నది తల్లి వాడికి లొంగకు మళ్లా నవ్వుతూ హాస్యాలాడింది, ఇలాటి ఆలోచనలున్నవాడిని దెట్లా పెళ్లాడింది? అని దీర్ఘం తీసింది.

అది అడలా, నా రాకపోకలు గమనించి, వాళ్ళవాళ్లు కాపువేసి, నేర్పుగా అన్నీ ముందేసిద్ధంచేయించి, నేనురాగానే లాక్కెళ్ళి శివాలయంలో పెళ్లితంతు ముగింపేశారు. యేమిటి తొందర? అని అడిగితే దవడలు నొక్కుకుని, అయ్యో పత్రికి నెలతప్పింది నువ్వురాకమానవై పాయె, మేము ఆర్జనకోసమూ నలుగురికీ సాయపడుతూ మంచి అనిపించుకుందామనీ బయటికి పోతామై పాయె పన్లుచూసుకోవద్దా? సంఘకట్టుబాటు పాటించాము. నగలడిగామా నాణేలడిగామా, పురోహితునికి కట్నమిచ్చా మంతేగా తూతూలూ, బాకాలూ, తాషామర్ఫాలూ రండోళ్లూ యేవీ? సదస్య మ్మేదీ? సూసత్తెమ్మాయి కుండలు లనూ, గోళకులనూ కనాలనా నీవుద్దేశం? అని వకావక నవ్వారు, అన్నాడు జీవా,

హయ్యో! పెళ్లికి ముందే గర్భధారణగూడా అయిపోయిందీ పెళ్లైన తర్వాత చేస్తారే గర్భాదానర్ల, అనినోరు మూసుకున్నది తల్లి.

ఆటువంటి దానాలకి డబ్బు వెళ్ళించరువాళ్లు, అవే తెలివి తేటలంటే దానం పట్టి ఆచారమే కాపాడుకున్నాలు. అనిబుద్ధ మూతి పెట్టాడు.

4

జీవాబావమరిది శ్రీనాధరావు. తనబావమరిది రెండు చేతులా పంపాయిస్తున్నాడని విన్నాడు కుటుంబి అయినాడని తెలిసింది. బావమరిది గార్హస్త్యం చూడాలని వచ్చేశాడు మర్యాదలేగాక, కారులో వూరేగటం పట్టణంలో చూడదగినవి చూడటం అయిపోయాయి.

వుక్కగావున్నది. విసురుకుంటూ అన్నాడు కరెంట్‌లేదు

బావా! జీవా! ఆరువేలు అప్పుగావాలి చేబదులియ్యి. కోర్టులో కట్టాలి. జల్సా చేయటానికి గాదు వంటరాగానే అమ్మి నీడబ్బు చెల్లుపెడతా యెక్కడా పుట్టలేదు అనిచల్లగా చల్ల కోసం వచ్చిన ముంత బయటికి చూపాడు.

నాదగ్గరంత రొక్కంలేదురా బావా నేనుబల్లకింది చెయ్యి జాపను.

ఇద్దరూ పీటలమీదున్నారు వడ్డనయింది.

మరి మారుతీ డీలక్స్ ఫోర్టికోలో కెలావచ్చిందీ: అని నమ్మనట్టు చూసి ఔపోసనపట్టాడు.

అదా క్రిమినల్‌లాయరు రాజయ్యగారిది. నేనిచ్చిన పోస్టుమార్టమ్ రిపోర్ట్‌వల్ల ఆయనకేసుగెల్చాడు. ఆ అభిమాన మీద నీకొక్కవాల్పి నప్పుడు ఫోన్‌చేయి కారునీ వాకిట్లోవుంటుంది

జట్కాల్లో తిరగకు మెడకలాఫీసరులై అని వంపుతూవుంటాడు డ్రైవర్ గోపాల్ గూడా ఆయన మనిషే ఫీజు అడగ్గూడదు, యివ్వగూడదూ అది డ్యూటీ జీవా అన్నంతింటున్నాడు.

జీవాబావ అసత్యమాడుతున్నాడా మడిగట్టుకున్నాడా అని నిశితంతా చూశాడు త్రినాధరావు వెర్రి వెయ్యివిధాలు అనుకున్నాడు వెర్రివాడేమో అని చూశాడు త్రినాధరావు,

రోజులు గడుస్తున్నాయి. వున్న మేధస్సు ఉపయోగిస్తూ వెర్రి వాడని వీ నక అనిపించుకుంటూ జీవా నెట్టుకొస్తున్నాడు. క్లాస్‌మేట్ పద్మినీ హిల్డావిక్టర్ ఉత్తరం పడేసింది. దాని మీద ప్రైవేట్ అని వున్నది. చింపి తీసి చదివాడు జీవా

సత్యవతీ? అని భయపడుతూ పిలిచాడు సత్తెమ్మాయ్ చెయ్యి తుడుచుకుంటూ వచ్చి యెదురుగా నిలబడింది ఉత్తర మిచ్చాడు. చదివింది,

మాకు వివక్షతా భేదభావంలేవని, రమ్మని వ్రాస్తున్నా అవదలో వుండి ఆత్తితో వ్రాసింది. అన్నాడు అర్ధంలేని చూపు

వ్రాయండి అని వెళ్ళిపోయింది సత్తెమ్మాయ్

సంజీవ జవాబు అందగానే రెక్కలుగట్టుకు వాలింది సహాధ్యాయి పద్మిని వస్తూనే ఘొల్లుమన్నది, మెడకలాఫీసరు సాము యేలు, తననెట్లా కాల్చుకుతింటున్నాడో వెక్కిళ్ళమధ్య చెప్పింది,

సరస్వతీ సామియేలు కనకక్కజిత్తులు బాగావచ్చు సంజీవా! కుక్కా కోడీ పెర్జెంట్పయియాస్తునే నన్ను పీకల

వరకు కేసుల్లో యిరికిస్తున్నాడు, రక్షణశాఖతో దోస్తీవానికి నేను దొంగసర్టిపికెట్లూ యివ్వలేదు. ఇంపేషంట్సు వద్దనుంచి డబ్బాగుంజలేదు. వాడి దోస్తులతో నాకువైరమూలేదు అని తన నిర్ధోషిత్వాన్ని టూకీగా చెప్పింది.

ముందుస్నానం భోజనం కానిమ్మన్నాడు జీవా,

కట్టుగుడ్డలతో వరుగెత్తుకొచ్చాను అని మరోసారి శోకించింది గైనకాలజిస్ట్ పద్మిని,

సత్తెమ్మాయి, స్నానానికి వేడినీళ్లూ, సబ్బూ, షాంపూ టవల్ ఇస్త్రీదీ, తనవికొత్తవాయిల్ చీరాలంగా జాకెట్టూ ఒంకెకు వేలాడదీసివచ్చి పిలిచింది.

గైనకాలజిస్ట్ మూడు రోజులున్నది వని సానుకూలం కావాలి. సంజీవ కొడుకుని ప్లాన్‌షాపుకి పంపి ఛార్మినార్ సిగరెట్ ప్యాకెట్, ఆకు బీడా తెప్పించుకున్నది సంజీవకూతురుకి ఆరోయేడు దానిచేతికి నూరునోటు యిచ్చి చిల్లర తెమ్మని యెదురింటికి పంపింది. వున్న ఒక్క ఫ్యాన్నీ జట్కా పిలుచుకురమ్మని పంపింది.

నీపేరు సత్తెమ్మాయిటగదూ మిసెస్ సంజీవా। నీకు మంచి మొగుడొచ్చాడు. నీబాక్‌గ్రౌండ్ చెప్పాడు. అందుకే హంబుల్ అనుకున్నా దశంవేసుకు పుట్టావు. అని తైరుపోసి, నిద్రవస్తున్నదని బెడ్‌రూమ్‌లో దూరి బెడ్‌మీద శయనించింది.

రాత్రి పదింటికి క్లబ్‌నించివచ్చి, భోజనం కానిస్తునే, వెళ్ళి నైట్‌డ్రస్ వేసుకుని బెడ్‌రూమ్‌లో కెళ్ళి బెడ్ వంకచూస్తే ముసుగూ,

5

మరునాడు తొమ్మిదిన్నరకు గైనకాలజిస్ట్ వెళ్ళిపోయింది. నాలుగుజీడిమామిడి పళ్లుకొని థాంక్స్ చెపుతూ కాగితంమీద వ్రాసి డైనింగ్ టేబిల్ మీద పూలవాజుకింద వుంచింది.

మధ్యాహ్నం ఒంటిగంటకు సంజీవ భోజనం చేస్తూపళ్లు చూశారు.

ఈపళ్లా నీకుకావాల్సినవి సత్తైవ్మాయ్ ఆవిడనడిగి తెప్పించుకున్నావా? యెంతతెలివి తక్కువ నాతో చెపి నేను తట్టెడు తెప్పించేవాడినే కరువుదీరా తినేదానివి. అన్నాడు,

నేనామెనడగలేదండి నాకలిసయించవు గూడాను, అని ఘాటు వడ్డించింది.

అప్పుడు కాగితం లాగి చదివాడు, నవ్వుతూ అన్నాడు, ఆవిడకి హిస్టీరియా వున్నట్టున్నది ముసుగుతన్నావేం సత్తై వ్మాయ్ అని ముసుగు. లాగుదునుగదా యీమె పెటీకోట్‌తో గభీమని లేచొచ్చిందండి. పళ్లన్నీ బైటబెట్టి నవ్వుతూ నన్ను వాటేసుకున్నది. నేనుచాలా దయగలవాడినట ఆమెని నా బెడ్‌మీదెందుకు పడుకోమన్నావు? జాబ్‌గూడా యీపద్ధతిలోనే చేసున్నదేమో అనేటాలె బెడ్‌లేడీ. అని నవ్వాడు సంజీవ. పెరుగు వడ్డిస్తూ, గెస్ట్‌హౌస్‌లో ఒగమనకపోయారూ, మీ ఉత్తరంలో మీరు వాడిన పదాలు ఆవిడకు సరిగా అర్థంగాక, రోమాంటిక్ అనుకుని వుండాలి, ఆమె నేడిపించే అధికారియెలాటివాడో అన్నాది.

వాడు హిస్టీరికల్ కాదుగానీ, అందితే జుట్టూ అందకపోతే కాళ్లూ అదీవాడి స్టైల్. రెండోది పట్టుకున్నాడు. మరీయేడి

పించకు ఆడది గదూ నీప్రతాపం మగవాడిమీద చూపాలి అన్నా "సరే సరే" అన్నాడు భయపడిపోయాడు అన్నట్టు సత్యా మీ మేనత్తట యెవరో. ఇక్కడ మానసికవ్యాధులు నయం చేస్తున్నారు, కొత్తమందు లొచ్చాయట మిశ్రమవైద్యం అని చెస్తున్నారు నయమౌతున్నదని చెప్పారుట ఆమెకు తనకూతురి వ్యాధి ముదిరిందట పట్టుకోలేకపోతున్నారుట వస్తున్నామని వ్రాసింది అని చెప్తూ ఉత్తరం జేబులోంచి తీసి తెచ్చి చ్చాడు చదువు అన్నాడు

సత్యవతి అందుకున్నదిగాని చదవలేదు.

చదవట మెందుకు లెండి హాస్పటల్లో తగినన్ని బెడ్సులేవు తగినంతమంది నర్సులూలేరు అని వ్రాసి పడేయకపోయారూ? అన్నాది భయపడతూ.

అవని చేసేశాసతె న్యూయ్! వేరే యెవరూ లేరని వ్రాసిందియేమో నయమౌతుందేమో అన్నాడు అదుర్దాయేలేదు సంజీవకి

సత్యవతి వంటి టో కెళ్ళి వెర్రివెయ్యివిధాలు అని ముదురు కొట్టుకున్నది.

మేనత్త సరోజినమ్మ ఆలస్యం చేయకుండా వచ్చేసింది అంతా కలయదిరిగి చూసింది.

పెద్దబంగ్లాయే సత్రీ! ఔట్‌హౌస్‌లో వుంటాంలే పోనీ సర్వెంట్ క్వార్టర్స్ ఖాళీగా నే వుంది దాంటో వుంటాంలే. ఇద్దరమెగా దాన్ని హాస్పటల్లో చేర్పిసైస్తెపాయె ఒక్కతైనే అన్నది.

మరునాడే అడ్మిట్ చేయించాడు సంజీవ.

కొత్తవైద్యం చేసే డాక్టరు చెప్పాడు.

'బెడ్స్ లేవమ్మా ఇంటినిలచివచ్చి ట్రీటుమెంట్ తీసుకుని వెళ్ళచ్చు.

కిందచాపవేసి మాదేవరుపు వేసి పడుకోబెడుతాలెండి అన్నది సరోజినమ్మ.

ట్రీట్‌మెంటు యిచ్చాక పట్టుకోవాల్సి వస్తుంది. నర్సెస్ తక్కువ కావలా కేలేరు అన్నాడు నిరుత్సాహంగా పంపివేయలని చూస్తున్నాడని గ్రహించింది.

నేపట్టుకుంటాలెండి యేం చేస్తాం.

రోగికి భోజనం స్నానం మీరే చూసుకోవాలి మరో యిబ్బంది చెప్పాడు.

తలూపింది సరోజినమ్మ

ఒక్కవారమేవున్నది సరోజినమ్మ డబ్బై పోయింది తెస్తానని వెళ్లిపోయింది.

అక్కడనించి అసలు సమస్య మొదలైంది పిల్లలన్నా సత్యవతన్నా రోగిని చూడాల్సివచ్చింది పిల్లల్ని తిట్టి గేలి చేసింది రోగి ఓరోజు చెప్పకుండా పారిపోయి వచ్చేసిందింటికి బాత్‌రూమ్‌లో స్నానం చేయదు. వరండాలో డ్రమ్ములో నీళ్లు చూడగానే దిగంబరి అయి స్నానం చేసింది.

చీరతేలేక సత్తెమ్మాయ్! జరీచీరకావాలి. న్యూలుదే. ఒళ్లుతుడిచిపో అనినించుని అరిచింది.

సత్యవతి యెంతా భద్రతలు తీసుకోవాల్సి వచ్చింది.

ఇంట్లోవున్న ఒక్కప్యూన్ భరతం పట్టింది పేషంటు చెప్ప గానే చెయ్యలేదని మీదబడి ఒట్టిచేతులతోనే బాదింది ప్యూన్ భయపడిపోయి, యింటికి రావటం మానేశాడు, వేరేవార్డుకి వేయించుకున్నాడు.

విధిలేక సంజీవ డిశ్చార్జ్‌చేయించాడు ఇంటివద్ద తానే ట్రీట్‌మెంటు యివ్వసాగాడు సంజీవ లేకుండాచూసి, సిరేంజ్ తీసి పిల్లలకి యింజెక్షనిస్తానని వెంటబడింది. పిల్లలు అంద కుండా పరుగెత్తారు సత్యవతీ పేషంటును కంట్రోల్ చేసే మార్గాలు వెతికింది.

సంజీవపేషంటు జబ్బువట్టుకు యింజెక్షనిచ్చి, గౌరవంగా ముద్దుగాచూశాడు టివి చూడమన్నాడు నవ్వలేచి అమాంతం వాటేసుకున్నది పేషంటు.

సంజీవ కాంప్‌వెళ్లాడు వాకిట్లో జీప్ ఆగింది పేషంటు చూసింది. వెళ్లి సీటుమీదకూచుని, కీతిప్పిస్టార్ట్ చేసింది. సిగరెటు ముట్టించుకుంటూ నిలబడివున్నడ్రైవర్ చూసి, గభీ మనివచ్చి, బలవంతంగా లాగిదింపేశాడు, అప్‌చేసి ఇగ్నిషన్ కీన్ తీసిజేబులో వేసుకున్నాడు,

నీదా జీపూ? అనడిగింది. పోలీస్ అనే అక్షరాలు చదింవిది

వాదికాదు మేడమ్ ఆఫీస్‌ది దాన్ని స్టార్ట్‌చేయగానే అది నేరుగా పోలీస్ స్టేషనుకి తీసికెళ్తుంది. యెక్కడా ఆగదు. అక్కడ మిమ్మల్ని లాకప్‌లో వుంచుతారు?వెళ్తారా? అన్నాడు,

అమ్మో! అలా అయితే దాన్ని పంపేయ్! అని డ్రైవర్ని తోసింది, వాడుకిందబడిలేచాడు.

ఆవిధంగా ఆరువారాలు థ్రిల్లర్‌సినిమా చూశారు ఏ వేళప్పుడేంచేస్తుందో తెలియదు, నిద్రా తక్కువే రాత్రిళ్లు తలుపుతీసి చూస్తూనే వుంటుంది.

మేనత్త సరోజనమ్మ వచ్చింది,

జబ్బు చాలా తగ్గించావ్ సంజీవా! దాని లావుగూడా తగ్గినాజూగ్గా తయారైంది నాకూతురు బాగా విసిగించిందా? చెప్పి వెళ్లానే మందు తీసుకో చెప్పినట్లు విను అని నవ్వుతూ సంతోషం వెల్లడించింది,

ట్రీట్‌మెంటు కొన్నాళ్లాపాలన్నాడు డాక్టరు అన్నాడు సంజీవ,

అలాగే మళ్లాతెస్తాలే దాని మొగుడొచ్చి తన పెళ్లాన్ని పంపమనికూచున్నాడు, పోతాము అన్నాది.

సంజీవ రిజర్వు చేయించి రెండుటిక్కట్లు తెచ్చి అందించాడు సరోజినమ్మకి సంతోషించింది.

నీకూ దూరదృష్టి వున్నది సంజీవ! అన్నది పిల్లలకి చేతులో అర్ధరూపాయ నాణేలుంచింది,

ఇద్దరు వార్డ్‌బోయ్‌లూ, ఒకడ్రైవరు, ఒక ఆయా ఓమిడ్ వైఫ్ ఆంబులెన్స్ తెచ్చారు.

సంతోషంగా అందులో యెక్కారు తల్లీకూతురూ.

## 5

సంధ్య సత్యవతి చిన్ననాటి సహాధ్యాయి. తెలుగు ఆనర్స్ పాసై, రిసెర్చ్ చేసి ఆచార్య అనిపించుకుని తెలుగు

విభాగానికి హెడ్ అయింది సాహితీ సమితిలో సభ్యురాలైంది, వ్యాఖ్యాత అయింది. సత్యవతిని చూడవచ్చింది నాలుగు రోజులు సంతోషంగా, కలిసి మెలిసి తిరిగింది హాస్యాలాడుతుంది.

నీధవునికి కొసవెర్రి వున్నట్టున్నది సత్యవతీ! మనవాళ్లు నవ్వుతూ అల్లునికి కొంచెం వున్నట్టున్నదే అని సరసమాడేవారు గుర్తుందా అన్నది.

సత్యవతి గుడ్డలు యిస్త్రీ చేస్తూ నిలబడివున్నాది సంధ్య మడతలు బొత్తిపెట్టి వక్కగా పెడ్తున్నది.

కొస తీసేయచ్చు దోస్త్! మిగిలిన రెండక్షరాల ముందు సంఖ్యావాచకం చేర్చచ్చుగూడాను. అని నవ్వింది సత్యవతి గుడ్డలమీద నీటి చుక్కలు చల్లుతున్నది. సంధ్య నవ్వుతూ వ్యాఖ్యానించింది.

సంఖ్యావాచకమంటే వేయి చేర్చమనా అంటున్నావూ? అరవఓల్లాల వేపు వచ్చి గూడా తెలుగు మరిచి పోలేదనువ్వూ సత్యవతీ? వెర్రి వెయ్యి విధాలని సామెత సూచిస్తున్నావు అంతేనా అనినవ్వింది, అంతే. అంతే యెట్లాతెలిసిందీ నాలుగు రోజుల్లోనే రెండు సిల్కుగౌన్లు యిస్త్రీచేసి వక్కకినెట్టింది. సంధ్య అవతలికి జరిపింది.

జీతమంతా ముద్రశుద్ధిగా తెచ్చి నీచేతుల్లోపోస్తున్నాడని నేనను కోవాలని, నేచూస్తుండగా నోట్లకట్ట అందించటం, నిన్ను సంప్రదించనిదీ యేపనీ చేయనట్టు చాలా చిన్న విషయానికి పర్మిషనడగటం, మీయిద్దరిమధ్యా సయోధ్యవున్నట్టు

నీకు సంబంధంలేని సంగతులు నీతో చెప్పటం, తననుసిచూ మోహపడతారనుకోటం, లేబర్‌పార్టీ నాయకునిలాగా సర్వెతెట్టుతో మంతనాలూ, నువ్వు విసుకుంటే వెర్రివాడల్లే చూడటం సిగ్గులేని నవ్వులాః నిన్ను నొప్పించానేమో అనినవ్వు ఆపింది.

నేను నొచ్చుకోలేదు సంధ్యా, ముందే చెప్పాను వెర్రి వెయ్యి విధాలని నువ్వుగమనించినవి కాసినే మళ్లీ యిస్త్రీచేసిన చీర అవతలుంచింది సంధ్య.

వేయి అంటే చాలా అని గూడా అర్ధమున్నది.

అదీ పనికొస్తుంది చాలా వెర్రి వున్నది.

యెలా భరిస్తున్నా?

సెక్యూరిటీకోసం పసుపూకుంకం రాచుకుందామనీ పేరంటాని కెళ్లామనీ.

సంధ్యబాగానవ్వింది. ఇంకాయేం గమనించావేంబాగా సర్దుకుపోగలవన్న మాట. గుప్పదానివే కాని సత్యవతీ తలపట్టి పోదూ. అనడిగింది సంధ్య.

అహఁ ఇంకాయేం వింటానో యింకాయెంచూస్తానో అని సస్పెన్స్ కలుగుతుంది డాక్టర్‌మానిక్కం మరీ అదర్శంగా అర్జిస్తున్నదట అమెను దేవతగా మార్చాలని, దాని క్వార్టర్స్‌కి వెళ్ళి బోదకునిలాగా బోధ చేసేవారు ఒక్కోసారి నన్నూ వెంటబెట్టుకెళ్లేవారు మానిక్కం నవ్వుచూస్తేనే అది చిత్రంగి అని అని తెలిసి పోతుంది, అమెను వెంటబెట్టుకొచ్చి, అమెకు

సయించేక చేయమని నాచేత చేయించేవారు. బెంగాళాదుం
వలవేపడం, దొండ కాయవేపడం, ఆవకాయా, ఆమ్లెట్‌వడ్డన
చేస్తూ దాన్నే చూస్తూ నించోవాలట భోజనమయాక నడవ
లేదని, ఆమెరెక్కబట్టుకుని కార్లో ప్రింట్‌సీట్లోకూలేసి తాను అటు
తిరిగొచ్చి చక్రం బట్టారు నేను కుక్క పిల్లలాగాతోకాడిస్తూ నా
అంతటవేనే వెనక సీట్లో కూచుని తలుపుమూశాను యెందుకలా
ఆమెనుగారం చేయాలీ అని అడిగితే కాన్పులు దగ్గరై బలహీన
మైనాట అబార్షన్ చేయిస్తారుట ఆమె అటువంటిక్రియలో ఘటికు
రాలట నేనుమంచిగావుండి పని పని ముగించుకోవాలిట. సత్య
వతి నవ్వసాగింది.

సంధ్యానవ్వుతూనే: పనిముగిసిందా? అనడిగింది,

అముగిసింది. కాని చిత్రమేమిటంటే, నువ్వన్నట్టు
యీ వెర్రిబోధకునితో తలపట్టిపోయింది. ఓశుభముహూర్తం
పెట్టింది. బోధకుడు వస్తుండగా చూసి ఆర్‌యమ్ హుస్సేన్
డాక్టగారొకవక్కనా, అబ్రహామ్ ఫీజిషన్‌గారొకవక్కనా,
కూచునివుండగా, యిష్మాయిల్ అనే సర్జన్ డ్రైవ్‌చేయగా,
దుమ్మురేపుతూ కార్లోవెళ్ళిపోయింది ఇంటికొచ్చి ఖిన్నులై
చెప్పారు.

చూసిగూడా, కారావమనకుండా, చూడనట్లు వెళ్ళిపోయింది

మీకూ కొంచెమైనా తగ్గుతుందని, షాక్ థెరపి యిచ్చి
వుండాలి, మిమ్మల్ని అవమానించాలని గాదు అనివోదార్పుగా
అన్నాను.

మళ్ళా రాలేదా ఆమె అనికుతూహలంతో అడిగింది సంధ్య

ఆవచ్చింది. సంజీవ గారు వూళ్లోలేరు నేనుమర్యాదగానే చూశాను నాకెందుకూ? కాని ఆమెమళ్లాయేద్దైనా ఆవదల్లో పడిందోమో నాకలా కనిపించింది పిల్లల్ని పలకరించింది. ప్రెజెంట్సు యిచ్చింది ఒకపూటవున్నాది భోజన పెట్టాను యే వంకాపెట్టకుండా అన్నితింటూ కొంత స్వంత ఘోషచెప్పింది.

ఆఫీసరుగారూ తాను ఆర్జించరు నన్ను సంపాయించుకో నీరు ఇంతపెద్దచదువూచదివి సర్వన్‌గాయింతసమర్థురాలనిపించు కోటం దేనికటా? ఇదేం సత్యయుగమా. కాసులుగలవాడె రాజు ఆఫీసరుగారికి వెర్రివున్నదేమో మేడమ్ అన్నది నవ్వకుండా

ఔనని తలూపాను సంతోషించింది,

మీరూ గూర్తించారన్నమాట అని భోజన పూర్తిచేసి కాసేపు కూచుని వీపుతట్టి వెళ్ళిపోయింది, అన్నది సత్యవతి. పెద్దవన్నీ అయిపై పిల్లలవికాసిని వున్నాయి అవిజరుపుకున్నది

కొంతనటనేమో. సంధ్యబొత్తితీసికెళ్ళి. బీరువాలో సర్ది వచ్చింది.

యేమో! తనమంచితనంగుర్తింప బడాలని అమాయకు డనుకోవాలని అలా నటిస్తారేమో ఒకబంధువు లబలబలా నిరశన వ్రతంబడితే వ్రతంవదిలించి, అన్నంతినిపించి తీసికెళ్ళి ఒక లక్ష అప్పుయిప్పించారు ఆయుపేషంటేరొఖ్ఖం అందించాడు. అన్నమాట ప్రకారం మూడు నెలల లోపున తీర్చలేదనీ వడ్డీ పెరిగి తడిసిమోపెడౌతుందని గుర్తుచేయమనీ అభాగ్యశాలి పేషంటే రిమైండర్లు పెట్టాడు ఈయనగుర్తు చేస్తూనే వచ్చాడు.

తీర్చాడా బంధువు? నిక్కరుగానువేరుగా పెట్టింది, అ దేవునిదయవల్ల ఆరోనెలలో మొత్తం తీర్చాడా బందువు నాకేమీ పూరటకలగలేదు మరునాడే మరోలేడీ ఫ్రెండ్ యీ యన సాయంతో డిపార్ట్మెంటల్‌స్టోర్ నడుపుతూ, విదేశంవెళ్ళి బిజెనెస్‌లో పద్ధతులు తెలుసుకువస్తాను. అక్కడ బ్రాంచి పెట్టించి వస్తామహామీవుండమని బతిమాలి పుంచిస్టేట్స్‌కి వెళ్ళింది, రెండులక్షలకి హామీ మూడునెలలు గడిచిపోయాయి. కొన్ని అప్పులుటాక్సులు ప్రీమియుం చెల్లించాలిస్టోర్లో వున్న బంధువు నునిలేస్తే, నాకేమీ చెప్పి వెళ్లలేదామె. సంజీవకే అన్ని చెప్పి వెళ్లింది అన్నాడట నన్ను టెంపొరరీ జాబ్‌లో కూరారు తనఖా అన్న మాట మెల్లిగా అన్నీ చెల్లు బెడుతుండగా ఆమెనవ్వుతూ వచ్చింది.

లక్కీగా ఎక్స్‌టెన్షన్ లభించింది సంజీవ్! సైట్‌సీయింగ్‌కి వెళ్లాను. అని ఫార్మల్‌గాసారీ చెప్పింది.

అన్నిబాధతల్లోంచి విడివడివచ్చారా సంజీవ్? ఆత్రుతతో అడిగింది సంధ్య.

అవచ్చారు, చేల్లుపెట్టిన డబ్బు వాపస్ చేసింది ఫ్రెండ్. మునిగిపోయినట్టు నన్ను ఉద్యోగం మాన్పించారు, వెర్రిలో అదో భాగం అనుకున్నా.

మొత్తానికి సంజీవ్‌తో నెగ్గుకొస్తున్నావు,

అదీ కష్టమైంది సంధ్యా నాఅంతుచూస్తారు. సెక్స్‌క్యూర్ మొదలుపెట్టి గొప్పగా నాతోచెప్పారు మంచి జాబ్ వదిలేసింది నామీద ఫ్రేమవల్ల బ్రెయిన్ ఎఫెక్ట్ అయివనికిరాకుండా

పోతున్నదని నచ్చచెప్పసాగారు. క్యూర్ సక్సెస్ కాగానే మానేస్తానని వాగ్దానం చేయబోయారు నాఅంతుకనుక్కున్నారే మనం డైవోర్స్‌కి అప్లై చేసి, రెండేళ్లు విడిగావుందాము. మీరు క్యూర్ కంటిన్యూచేయండి, అని ప్రయాణమైనా పెట్టే బేడా సద్దేశా. అంటున్నది. సత్యవతి

సంధ్యా పకాపకనవ్వుతూ ముందుకీవెనకీ వూగుతూ చప్పట్లు కొడుతూ అన్నాది. వేయివిధాలూబాగున్నాయి.